# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 23 ఆగష్టు 2023 8 పేజీలు


## భూ ఆక్రమణలు నిరూపిస్తే
# రాజకీయాల నుండి తప్పుకుంటాను



2 లో..

- రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

నిర్మల్ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్, జీవో 220కి వ్యతిరేకంగా గత కొద్ది రోజులుగా రైతులు చేస్తున్న నిరసన దీక్షను మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి హామితో నిర్మల్ రైతులు తమ దీక్ష విరమించారు.

# ప్రతీ ఆదివాసి బిడ్డ విద్యనభ్యసించాలి

## ఆదివాసుల అభ్యున్నతికి కృషిచేస్తాం



వివరాలు 2 లో..



జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :**

జిల్లాలోని ఆదివాసి ప్రాంతాలలో ప్రతీ ఆదివాసి బిడ్డ విద్యనభ్యసించి ఉన్నత స్థాయిలో నిలిచేందుకు అందరూ సమిష్టిగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివాసం పటేళ్లు, గోండ్వాన రాయి సెంటర్, సర్‌మెడి సభ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ ఆదివాసి, గిరిజన బిడ్డ ఉన్నత చదువులు చదువుకుని తమ ఆదివాసీలకు మార్గదర్శకంగా నిలిచి అభివృద్ధి చెందేలా అందరూ సమిష్టిగా కృషిచేయాలని అన్నారు. జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాల్లో తాత్కాలిక రహదారుల నిర్మాణం చేపట్టి రాకపోకలు సాగించే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదివాసి గ్రామాలలో వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించి ఎళ్లవేళలా మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం




2లో...

- అర్హులందరితో ఓటు వేయించడం వయోవృద్ధులు బాధ్యతగా తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా వయోవృద్ధులు బాధ్యతగా వ్యవహరిచి తమ కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంతాల వారు ఓటు వేసేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల సంఘం నిర్వహించిన క్రమబద్ధమైన ఓటరు విద్య, ఎన్నికల భాగస్వామ్యంపై జిల్లా కేంద్రంలోని గోదావరి రోడ్‌లోగా సన్‌షైన్ డే కేర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అవగహన కార్యక్రమంలో....

# ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాను సరిచూసుకోవాలి

2లో...



జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**

ఓటరు జాబితాలో తమ తమ పేర్లను సరిచూసుకోవాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లాలోని లోకేశ్వరం, కుంటాల మండలాల్లో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మంగళవారం రోజు విస్తృతంగా పర్యటించారు. ఓటర్ల ముసా యిదా జాబితాను ఎన్నికల కమీషన్ విడుదల చేసిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ పోలింగ్ స్టేషన్‌లలో బూత్ లెవల్ అధికారి వద్ద తమ ఓటరు సమాచారాన్ని సరిచూసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్నాటి వరుణ్‌రెడ్డి సూచించారు. లోకేశ్వరం మండలంలోని హవర్గా, కుంటాల మండలంలోని అందకూర్ గ్రామాలలోని పోలింగ్ స్టేషన్‌లను....

# సర్కారు బడుల్లో సృజనాత్మకత పెంపునకు నూతన విధానాలతో బోధన

7లో...



- టీచర్స్ ఇన్నోవేషన్ రెపోసిటరీ పోర్టల్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- నూతన పద్ధతుల్లో బోధించే ఉపాధ్యాయులకు దరఖాస్తుల ఆహ్వానం

**మంచిర్యాల ప్రభాతవార్త:** సర్కారు బడుల్లో విద్యార్థులకు సృజనాత్మకత పెంచడానికి నూతన విధానాలతో బోధనపై ప్రత్యేక దృష్టి సారించింది. గతేడాది నుంచే తొలిమెట్టు కార్యక్రమంలో...

# ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** హక్కు వినియోగించుకునేలా వయోవృద్ధులు బాధ్యతగా వ్యవహరించి తమ కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంతాల వారు ఓటు వేసేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల సంఘం నిర్వహించిన క్రమబద్ధమైన ఓటరు విద్య, ఎన్నికల భాగస్వామ్యంపై జిల్లా కేంద్రంలోని గోదావరి రోడ్‌లోగల సన్‌షైన్ డే కేర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా స్త్రీ, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి కె.చిన్నయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ వయోవృద్ధులు తమ జీవితంలో పొందిన అనుభవంతో తమ ఓటు హక్కు వినియోగించుకోవడంతో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగులలో వాకింగ్ సమయంలో స్వచ్ఛందంగా ఓటింగ్ వేసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించాలని, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన మన దేశంలో ఎన్నికలలో ఓటు హక్కు వినియోగం ద్వారా దేశాన్ని పాలించే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే హక్కు రాజ్యాంగం మనకు కల్పించిందని తెలిపారు. ఫారం-6,7,8 ద్వారా ఓటరు నమోదు, జాబితాలో వివరాలు మార్పులు, సవరణలు, తొలగింపులు చేయడం జరుగు తుందని, 2వ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ, కార్యక్రమం-2023లో భాగంగా చిరునామా మారిన వారు ప్రస్తుత నివాసం ప్రాంతానికి తమ ఓటు మార్చుకోవాలని తెలిపారు. 18సంగలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాలని, ఓటు వేసే ముందు మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి, ప్రజా సంక్షేమానికి కృషి చేసే వారికి ఓటు వేసి సమర్థవంతమైన నాయకత్వం అధికారంలోకి వచ్చేలా ఆలోచించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వయోవృద్ధులు, దివ్యాంగ ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పూర్తిస్థాయి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని వారు



హోమ్ ఓటింగ్ కొరకు నిర్ణీత ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లయితే ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆనంద నిలయంలో ఆశ్రయం ఉంటున్న వయోవృద్ధులు దండే రాజవ్వ, గంగిపెల్లి అమృత, కొదాటి ఒదమ్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల తహసిల్దార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ చందూరి మహేందర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్, డేకేర్ సెంటర్ అధ్యక్ష, కార్యదర్శులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాను సరిచూసుకోవాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజీ తరువాయి :** ఓటరు జాబి తాలో తమ తమ పేర్లను సరి చూసు కోవాలని జిల్లా కలెక్టర్ వరు ణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లాలోని లోకేశ్వరం, కుంటాల మండలాల్లో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మంగళవారం రోజు విస్తృతంగా పర్యటించారు. ఓటర్ల ముసాయిదా జాబితాను ఎన్నికల కమీషన్ విడుదల చేసిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ పోలింగ్ స్టేషన్‌లలో బూత్ లెవల్ అధికారి వద్ద తమ ఓటరు సమాచారాన్ని సరిచూసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాటి వరుణ్‌రెడ్డి సూచించారు. లోకేశ్వరం మండలంలోని హావర్గా, కుంటాల మండలంలోని అందకూర్ గ్రామాలలోని పోలింగ్ స్టేషన్‌లను కలెక్టర్ సందర్శించారు. బూత్‌లెవల్ అధికారులతో ఓటరు జాబితా గురించి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాను సరిచూసుకోవాలన్నారు. ఏమైనా తప్పులు ఉంటే బూత్‌లెవల్ అధికారుల వద్ద సెప్టెంబర్ 19వ తేదీలోపు సరిచేయుట కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు భైంసా ఆర్డీవో ఉన్నారు. అనంతరం లోకేశ్వరం, కుంటాల మండలాలలో వివిధ అంగన్‌వాడీ కేంద్రాలను పాఠశాలలను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరుగుతున్న విద్యాబోధనపై మధ్యాహ్న భోజన పథకం అమలుపై ఉపాధ్యాయులతో మాట్లాడారు. కుంటాలలోని ఆదర్శ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ కొద్దిసేపు 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటలపై కూడా శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం స్టాఫ్‌తో మాట్లాడి కంప్యూటర్ లాబ్ పరిశీలించారు. వీరితో పాటు కుంటాల గ్రామంలోని బీసీ వసతి గృహం, వైకుంఠదామం, వర్మి కంపోస్టు తయారీ కేంద్రాలను సందర్శించారు

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



పట్టణ లోని పెట్రోల్‌పప్ ఏరియాలో గల ప్రజాలైఫ్ కేర్ ఆసు పత్రిలో ప్రతీ మంగళవారం ప్రజా బంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కంటి శిబిరంలో 17 మందికి పరీక్షలు నిర్వ హించగా వీరిలో నలుగురికి ఆపరేషన్ అవసరమని వీరికి విడతల వారిగా ఆపరేషన్లు నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు. కంటి శుక్లాలు, పొరలు వంటి ఎలాంటి సమస్యలు ఉన్న నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజాబంధు ఫౌండేషన్ అధ్యక్షుడు పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

# భూ ఆక్రమణలు నిరూపిస్తే రాజకీయల నుండి తప్పుకుంటాను

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** దీక్ష విరమించారు. ఆర్డీవో కార్యాలయం ముందు రైతుల దీక్ష శిబిరాన్ని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సందర్శించారు. మాస్టర్ ప్లాన్ పై మంత్రి ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఇది డ్రాఫ్ట్ నోటిఫికేషన్ మాత్రమేనని ఇది ఫైనల్ మాస్టర్‌ప్లాన్ కదాని ప్రజలు గ్రహించాలని తెలిపారు. ప్రజల అభ్యంతరాలను, సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుంటా మన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఏ ఒక్క రైతుకి అన్యాయం జరగనివ్వమన్నారు. మాది రైతు సంక్షేమ ప్రభుత్వం ప్రజలకు, రైతులకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోదు. ప్రతిపక్ష నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. వారి మాటలు నమ్మి మీరు మోసపోవద్దన్నారు. గతంలో చెప్పాం, ఇప్పుడు కూడా చెప్పుతున్నాం, ఏ ఒక్కరికి నష్టం జరగకుండా చూస్తాం అని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దీక్ష చేస్తున్న రైతులకు వివరించారు. దీంతో మంత్రి హామీ మేరకు దీక్షను విర మిస్తున్నట్లు రైతులు ప్రక టించారు. మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డి వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. రాజకీయాలకు అతీతంగా దీక్ష చేస్తు న్నామని, మంత్రి హామితో ఆయనపై ఉన్న విశ్వాసంతో తాము దీక్ష విరమించామని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ తాను 260 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేసినట్లు పత్రికల్లో వచ్చాయి. నిరాధార ఆరోపణలు చేయడం కాదు. నాకు ఎక్కడ భూమి ఉందో ప్రతిపక్ష నాయకులు నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా లేదంటే ఆరోపణలు చేసిన వారు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి. నిజాయితీగా ఉన్నాము కాబట్టే మూడు దశాబ్దాలకు పైగా ప్రజలు మమ్మల్ని ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ధరణి వల్ల రైతులకు ఎలాంటి నష్టం జరగలేదు. కావాలని ఎన్నికల సమయంలో ధరణి గురించి అపోహలు కల్పిస్తున్నారు. ముచ్చటగా మూడోసారి ఆర్ఎస్



ప్రభుత్వమే గెలిచి హ్యాట్రిక్ సాధిస్తుంది. కేసిఆర్ నాయకత్వంలో సుపరిపాలనను అందిస్తున్నాము. నిర్మల్ ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారు. ప్రతిపక్షాలు అభూత కల్పనలు చేసి ప్రజలను రెచ్చగొడుతున్నారు. ఎన్నికల్లో లబ్ది పొందాలని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా గెలిచేది కేసిఆర్ ప్రభుత్వమే అధికార పగ్గాలు చేపట్టేది బిఆర్ఎస్ అని ఆయన అన్నారు. మేం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మమ్మల్ని గెలిపిస్తాయని, దీనిలో ఎలాంటి సందేహం లేదని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు.

# ప్రతీ ఆదివాసి బిడ్డ విద్యనభ్యసించాలి

కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** సెంటర్, సర్‌మెడి సభ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ ఆదివాసి, గిరిజన బిడ్డ ఉన్నత చదువులు చదువుకుని తమ ఆదివాసీలకు మార్గదర్శకంగా నిలిచి అభివృద్ధి చెందేలా అందరూ సమిష్టిగా కృషిచేయాలని అన్నారు. జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాల్లో తాత్కాలిక రహదారుల నిర్మాణం చేపట్టి రాకపోకలు సాగించే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదివాసి గ్రామాలలో వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించి ఎళ్లవేళలా మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆదివాసి యువత యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా కుట్టు మిషన్ల శిక్షణ, పంపిణి, జైపూర్ కృత్రిమ పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించేందుకు ఆదివాసి పటేళ్ళ, సర్‌మేడిలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, భారీ వర్షాల సమయంలో తమ గ్రామాలలో అత్యవసర చర్యలు, సహకారం అందిజేందుకు కృషిచేయాలని, సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారల సమన్వయంతో చేసుకోవాలని తెలిపారు. ఆదివాసి గ్రామాలలో రాయి సెంటర్ల ఏర్పాట్లు ద్వారా సమస్యల పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుందని ఈ క్రమంలో రాయి సెంటర్ల ఏర్పాటు కొరకు స్థలాల గుర్తింపు, నిర్మాణం కొరకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు గిరి వికాసం పథకంలో భాగంగా చేపట్టే అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాత



కలెక్టరేట్ భవనాన్ని యువజన శిక్షణ కేంద్రం కొరకు అందజేసిన ఎస్ఆర్ నిధుల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు సమన్వయంతో వ్యవహరించి జిల్లా అభివృద్ధికి దోహదపడాలని, ఆదివాసి గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గిరిజన కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆదివాసి యువతకు వాహన డ్రైవింగ్ లైసెన్స్ కొరకు పోలీస్ శాఖ వారి సహకారంతో లైసెన్స్ జారికి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఆదివాసి పటేళ్ళ తమ గ్రామాలలో 18 సంవత్సరాలు వయసు నిండిన వారందరూ ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రోత్స హించాలని తెలిపారు. అనంతరం గిరిజన కళాకారులకు శంకర్, వెద్మ రాము, కుల సంఘం పెద్దలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి అచ్చేశ్వర్‌రావు, సీఐలు , ఎస్ఐలు, గిరిజన సంఘాల నాయకులు సిడం అర్జు, కుర్సింగ మోతిరామ్, కుమ్రం మాంతయ్య, పెందూర్ సుధాకర్, లక్ష్మణ్, సర్‌మెడిలు, పటేళ్ళ, రాజ్‌గోండ్ సేవా సమితి నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

# ఆగష్టు 25న జరిగే ముదిరాజ్ ప్లీనరీని విజయవంతం చేయండి

**- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లుడు జగన్**

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*



తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ఈనెల 25వ తేదిన హైదరాబాద్‌లోని బేగంపేట పైగా ప్యాలెస్‌లో ఉదయం 10 గంటలకు జరిగే ముదిరాజ్ ప్లీనరీని విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లుడు జగన్ ముదిరాజ్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కనకయ్య ముదిరాజ్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని టిఎన్జీవో భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాజకీయాల్లో ముదిరాజ్‌లకు సముచితస్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజులు 45 నుంచి 50 లక్షల మధ్య జనాభాను కలిగి ఉన్నారని, తెలంగాణ ప్రభుత్వం తగిన ప్రాధాన్యం కల్పించకపోవడం శోచనీయమన్నారు. ముదిరాజులే మత్స్యకారులు అని నినాదంతో ఏర్పడిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్రంలో అంచెలంచెలుగా ముందుకు సాగుతోందన్నారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో అన్ని సంఘాలకు భిన్నంగా పనిచేస్తూ విజయాలు సాధించినప్పటికీ జనాభా దామాషా పద్ధతిలో దక్కవల్సిన ఫలితాలు రావడం లేదన్నారు. ప్రభుత్వం ముదిరాజుల మీద సాను కూలంగా ఉన్నప్పటికీ ముదిరాజులకు రాజ్యాధికారం దక్కడం లేదని అన్నారు. ప్రతీ జిల్లాకు ఒక అసెంబ్లీ సీటు ముదిరాజులకు కేటాయిం చాల న్నారు. ఉద్యోగాలలో జరుగు తున్న అన్యాయం కోసం బీసీ డి నుంచి బీసీ ఎ లోకి మార్చే ప్రక్రియను బీసీ కమీషన్ ద్వారా చేప ట్టాలన్నారు. ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటుచేసి 1000 కోట్లు రూపాయలు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోండ్ల గంగాధర్, ముదిరాజ్ మహాసభ యువత విభాగం జిల్లా అధ్యక్షులు పాతర్ల హరీష్ ముదిరాజ్, గౌరవాధ్యక్షులు బర్మ చిన్నయ్య ముదిరాజ్, జిల్లా నాయకులు సుంకరి రాజేష్ ముదిరాజ్, మందుల భీమేష్ ముదిరాజ్, నిర్మల్ మండల నాయకులు పిట్ల అనిల్, ముత్యం, సందీప్, పట్టణ నాయకులు పెద్దకొండ రమేష్, రవి, రాజు, ఆడెపు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*కడెం, ప్రభాతవార్త : తదల*



బేస్‌క్యాంపు అనిమల్ ట్రాకర్, చెక్‌పోస్టుల వద్ద పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ అటవీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ఫారెస్ట్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టైగర్‌జోన్ ఆధ్వర్యంలో కడెం మండలంలోని ఉడుంపూర్ అటవీ రేంజ్ నుంచి అటవీ సిబ్బంది జిల్లా కేంద్రంలోని జిల్లా అటవీ అధికారి సునీల్ హెరవత్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టైగర్‌జోన్ జిల్లా అధ్యక్షులు స్వామి మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా అటవీలో బేస్‌క్యాంపు అనిమల్ ట్రాకర్ చెక్‌పోస్టుల వద్ద 24 గంటల విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. చాలీ చాలనీ జీతాలతో 24 గంటలపాటు అటవిలోనే కేటాయించడంతో తమ కుటుంబాలలో అనేక ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమిళనాడు ప్రభుత్వం అటవీ సిబ్బంది సమస్యలను పరిష్కరించింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని కోరారు. వెంటనే వేతనాలు పెంచాలని ఏజెన్సీ ద్వారా తొలగించి డైరెక్టు వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టైగర్‌జోన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవత్ ఉపేంధర్, వైస్ ప్రసిడెంట్ సంజీవ్, అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌ను కలిసిన నిర్మల్ డిపో మేనేజర్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*




ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిర్మల్ ఆర్డీసీ డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి మంగళవారం రోజు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌కు పూలమొక్కను అందజేశారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. డిపో మేనేజర్ వెంట డిపో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్, రిజర్వేషన్ ఇంచార్జి టి.వి రమణ, సిబ్బంది ఉన్నారు.

## మానసిక ఉల్లాసానికి యోగా అవసరం

**- ఎమ్మెల్యే రేఖానాయక్**

*కడెం, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కడెం మండలం అంబారిపేట్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా స్థాయి యోగా పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ పాల్గొని క్రీడాకారులకు యోగా పట్ల సందేహం ఇచ్చారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడుతాయని సూచించారు. ఈయోగా పోటీల్లో 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సెలక్టయిన వారిని జోనల్ స్థాయికి పంపివ్వడం జరుగుతుంది. ఎస్‌జిఎఫ్ నిర్మల్ జిల్లా సెక్రటరీపై రమణరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమ్‌దాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి కట్ల సింధూజ, సాగర్, స్థానిక నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులు, వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పీటిసి అజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు

*వాంకిడి, ప్రభాతవార్త :*



ప్రజా నాయకుడు నిగర్వి, మృధుభాషి,కష్టజీవి, ప్రజాబంధు మిత్రుడు, వాంకిడి మండల జడ్పిటిసి, మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ అజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వ హించారు. అదే విధంగా ఆసిఫాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా జడ్పి వైస్ చైర్మన్ కోవలక్ష్మిని ప్రకటించిన శుభ సందర్భంగా వాంకిడి మండల డేలి క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో స్థాని క ప్రభుత్వ హాస్పిటల్‌లో పెద్ద ఎత్తున రక్తదానం చేయడం జరిగింది. అనంతరం అక్కడే ఉన్న ఇన్ పేషంట్స్‌లకు పండ్ల పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాంకిడి సర్పంచ్ బండే తుకారాం, సింగిల్ విండో చైర్మన్ పెంటు, ది బుద్దిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటిరింగ్ కమిటి జిల్లా సభ్యులు అశోక్, నాయకులు వినోద్, మాజీ ఎంపిటిసి వినోద్, కమలాకర్, యువజన నాయకుడు రాకేష్, అరుణ్, పార్టీ నాయకులు, యువకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అడెల్లి ఆలయం వద్ద బహిరంగ వేలంపాట

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండలంలోని అడెల్లి శ్రీ మహాపోచమ్మ దేవస్థానం నందు ఒక సంవత్సరం పాటు వివిధ రకాల వస్తువులు విక్రయించేందుకు లీజు హక్కు కోసం బహిరంగ వేలంపాట బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి రంగు రవికిషన్‌గౌడ్ ఎలిపారు. బహిరంగ వేలం కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు, ప్యాలాలు, పుట్నాలు, టెంట్ హౌజ్ వంటపాత్రలు కిరాయి ఇచ్చుకునే హక్కు, బొమ్మలు, కంకణాలు, సిడిలు, ఫోటోలు అమ్ముకునే హక్కు, ఇతరములు, ఇడుపుడు పిల్ల మేకలను సేకరించే హక్కు, టోల్‌ట్యాక్స్ వసూలు చేసుకునే హక్కు, పూలదండలు అమ్ముకునే హక్కు కొబ్బరి ముక్కలు సేకరించే హక్కు కాలపరిమితి సెప్టెంబర్ 1నుంచి 2024 ఆగష్టు 31 వరకు ఉంటుందని, ఆసక్తిగల వారు బుధవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలంలో పాల్గొనాలని వారు కోరారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

*పెంబి, ప్రభాతవార్త :*



పెంబి మండలంలోని పలు గ్రామాలలో కొత్తగా పెళ్లిళ్లు అయి, కళ్యాణ లక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న పలువురికి మంజూరు అయిన కళ్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేఖానాయక్ మాట్లాడుతూ ఇన్ని రోజులు నేను ప్రజల కోసమే పనిచేశానని, రానున్న రోజుల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రామారావు, ఏఎంసి మాజీ చైర్మెన్ పుప్పాల శంకర్, సర్పంచ్లు రాజు, సుధాకర్, తానాజీ, మాజీ ఎంపిటిసి ఆరె రాజేందర్, కో ఆప్షన్ మతిన్, ఇస్మాయిల్, రాజేంధర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి

*పెంబి, ప్రభాతవార్త :*



ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు ప్రారంభించి రేషన్‌కార్డులను మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి జిల్లా నాయకులు మంచికంటి లక్ష్మణ్ అన్నారు. రేషన్‌కార్డులు లేక ప్రభుత్వ పథకాలకుదరఖాస్తు చేసుకోక ఇబ్బంది పడుతున్న మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన మహిళలతో కలిసి ఎంఆర్‌వో దుర్వ లక్ష్మణ్‌కి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం నడుస్తున్న రేషన్ దుకాణాలలో గతంలో మాదిరి నిత్యావసర సరుకులను చౌక ధరలకు అందజేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.

# ప్రమాద రహిత ఉత్పత్తికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### -మానవ తప్పిదాలతో ప్రమాదాలు తగ్గించాలి
### -బెల్లంపల్లి రీజియన్ జనరల్ మేనేజర్(సేఫ్టీ) కె.హరినారాయణ గుప్తా

నస్పూర్, ప్రభాతవార్త

ప్రమాద రహిత ఉత్పత్తికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బెల్లంపల్లి రీజియన్ జనరల్ మేనేజర్(సేఫ్టీ) కె.హరినారాయణ గుప్తా అన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-న్యూటెక్ గని ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో భూగర్భ గనుల్లో పాటించాల్సిన రక్షణ సూత్రాలు, తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై ఉద్యోగులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీయం(సేఫ్టీ) మాట్లాడుతూ గనుల్లో ఉద్యోగులు ఆలోచన నైపుణ్యంతో విధులు నిర్వహించాలని, భూగర్భ గనుల్లో మానవ తప్పిదాలతో జరిగే ప్రమాద తగ్గించాలని సూచించారు. నిర్లక్ష్యం, అజాగ్రత్త, తొందరపాటుతో పనులు నిర్వహించి ప్రమాదాల బారిన పడొద్దని సూచించారు. ఇటీవల కంపెనీ వ్యాప్తంగా భూగర్భ గనుల్లో జరుగుతున్న ప్రమాదాలు ఆందోళన కల్గిస్తున్నాయని తెలిపారు. పని స్థలాలపై పూర్తిగా అవగాహన పెంచుకొని సూపర్‌వైజర్లు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ఉద్యోగులు ఆహార నియమాలు



పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులకు గురి కాకుండా నిత్యం యోగా, వ్యాయామం చేయాలని తెలిపారు. అనంతరం ఆర్కే-న్యూటెక్ గనిలో పని స్థలాలను బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీయం కె.హరి నారాయణ గుప్తా పరిశీలించారు. పని ప్రదేశాల్లో ఉద్యోగుల పనితీరును పరిశీలించి రక్షణ చర్యలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు, ఎస్ఎంటీసి మందమర్రి ఇంచార్జి విజయకుమార్, గని ఎస్ఓఎం ఇ.స్వామి రాజు, గ్రూప్ ఇంజనీర్ రవి చరణన, గన ఇరక్షణాధికారి కొట్టె రమేష్, ఫిట్ కార్యదర్శి ఎం. జంపయ్య, సంక్షేమాఇకారి పాల్ సృజన్, ఫిట్ ఇంజనీర్ రాజగోపాలచారి, అధి కారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం చిన్నయ్యను మూడవ సారి 50వేల మెజార్టీతో గెలిపిస్తాం

### -నేతకాని మహర్ సంఘం నాయకుల స్పష్టం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి సిట్టింగ్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మూడవ సారి 50వేల ఓట్ల మెజారిటీతో గెలిపించి తీరుతామని నెతకాని మహార్ సంఘం నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దుర్గం గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలాలి నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి గోమాస రాజలు మంగళవారం రోజున బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఇలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారు తెలిపారు. ప్రజలతో మమేకమై పనిచేసే గొప్ప నాయకుడు చిన్నయ్య అని పేర్కొన్నారు. దుర్గం చిన్నయ్యకు ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని, చేసిన అభివృద్ధిని చూసి ముఖ్యమంత్రి కేసిఆర్ చిన్న య్యకు ఎమ్మెల్యే టికెట్ మూడోవ సారి మళ్ళీ ఇచ్చారని వారు తెలిపారు. చిన్నయ్య గెలుపు కోసం కష్టపడి పనిచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామటెంకి వాసుదేవ్, నాయ కులు కామెర దుర్గయ్య, జుమ్మడి లక్ష్మణ్,కలాలి వెంకటేష్, దుర్గం రాజేశ్వర్, గోనే రవీందర్, దుర్గం శ్రీనివాస్,




రత్నం సోమయ్య, బోర్లకుంట శ్రీనివాస్, జాడి వేణు, జాడి రమేషన, గోమాస శ్రీకాంత్, దుర్గం భానుప్రసాద్, గోమాస క్రాంతి, గోమాస మణిదీప్, రత్నం ప్రకాష్, రామటెంకి ప్రకాష్, కామర ఉదయ్‌కుమార్, గోమాస ప్రశాంత్, చదువుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లిగల్ క్వార్టర్స్ పైన సమీక్ష నిర్వహించిన మందమర్రి ఏరియా జీయం

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి జీయం కార్యాలయంలో ఏరియా జియం ఏ.మనోహర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశలో సి.ఎస్.ఓ (చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్) శశిధర్ రాజు కార్పొరేట్ మందమర్రి ఏరియాలో ఉన్నటువంటి ఇల్లీగల్ క్వార్టర్స్ ఇతర సమస్యలపై చర్చించారు. అదేవిధంగ ఈ క ఆర్యక్రమంలో భాగంగా వారు కేకే ఓసి కోల్ బంకర్, కేకేఓసి ఇన్ అవుట్ చెక్ పోస్ట్, భూమ్ బ్యారస్, సీసీటివి మొదలగు వాటి పనితీరుల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్స్ ఆఫీసర్ కుమారస్వావి, వెంకటరెడ్డి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి పాల్గొన్నారు.

## సమాజంలో వైద్యుని పాత్ర ఎంతో కీలకం

జన్నారం, ప్రభాతవార్త



సమాజంలో వైద్యుని పాత్ర ఎంతో కీలకమని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ జన్నారం ప్రిన్సిపాల్ డాక్టర్ కస్తూరి సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం రామ కృష్ణపూర్ ఆసుపత్రిలో శ్రీ కృష్ణవేణి స్కూల్ యూకేజీ విద్యార్థులతో పాఠ్యాంశంలో భాగంగా రామకృష్ణ హాస్పిటల్‌ను సందర్శించి సమాజానికి నిరంతర వైద్య సంరక్షణను అందించడానికి వారి పాత్రను, కోవిడ్ వంటి విపత్కర సమయంలో తమ ప్రాణాలను పణ్ణంగా పెట్టి వైద్యులు ప్రజల ప్రాణాలను కాపాడటం కోసం శ్రమించారని అన్నారు. పాఠశాల ఉపాధ్యయురాలు సుధారాణి హాస్పిటల్లో వైద్య సేవల గురించి, కాంపౌండర్స్ విధుల గురించి, లాబరేటరీ, మందుల దుకాణం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రామకృష్ణ, ట్యాబ్ అసిస్టెంట్ సెండ్ల మల్లేష్, మెడికల్ అండ్ డ్రగ్గిస్ట్, కొమరవెల్లి సందీప్,ఉపాధ్యాయురాలు శరన్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన బాధ్యతలు చేపట్టిన "వేమనపల్లి తహసిల్దార్"

వేమనపల్లి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం చేపట్టిన తహసీల్దారుల బదిలీల ప్రక్రియలో భాగంగా మంచిర్యాల జిల్లాలో వేమనపల్లి మండలంలో తహసిల్దార్‌గా విధులు నిర్వహించిన (తహసిల్దార్) రాజుకుమార్ ఆసీఫాబాద్‌కి బదిలీపై వెళ్ళారు. (ఉమ్మడి కరీంనగర్) పెద్దపల్లి జిల్లాలోని, సుల్తానాబాద్ మండలంలో తహసిల్దార్‌గా విధులు నిర్వహించిన, సదానందం బదిలీపై, జిల్లాలోని వేమనపల్లికి వచ్చిన నేపథ్యంలో శుక్రవారం వేమనపల్లి తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నయాబ్ తహసీల్దార్ సంతోష్



స్వాగతించారు. కార్యాలయ సిబ్బందని పరిచయం చేశారు. బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సదానందం రైతుల పట్ల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని, తెలిపారు. కంప్యూటర్ ఆపరేటర్స్ ప్రేమ్, గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులున్నారు.

# మంచిర్యాల వార్త

## చిరుత దాడిలో మేక బలి

వేమనపల్లి, ప్రభాతవార్త



వేమనపల్లి మండలంలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన, ఆలం సుదాకర్ మేకలను పెంచుకుంటూ జీవనం సాగిస్తు న్నారు. రోజులాగే ఆదివారం తాను తన మేకలను మేపుకారా వాడానికి వెంట బెట్టుకొని అడవి వెళ్ళాడు. తిరిగి సాయంకాలం ఇంటి వచ్చే చూసుకొనేసరికి అందులోని ఒక మేక ఎక్కడో తప్పిపోయింది. ఇది గమనించిన బాధితుడు సుధాకర్ మేక కోసం వెతుకుతుండగా ఒక చోట మేకకు సంబంధించిన ఆనవాళ్ళు దొరికాయి. ఆ స్థలంలో పులి పదాల అచ్చులు కూడా ఉన్నాయి. దీని ఆధారంగా మేకను పులి చంపి తినేసిందని, సుమారు దాని విలువ 13,000/- వెయ్యిలా ఉంటోందని, బాధితుడు రోధిస్తున్నాడు. తనని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఆదుకోవాలి బాధితుడు వేడుకొంటున్నాడు.

## ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కోరారు. మంగళవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, సింగరేణి ఆస్తుల పరిరక్షణ, సింగరేణి సంస్థ పురోభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న తాము చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించలేక అప్పుల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబ సభ్యులకు సింగరేణి ఆసుపత్రిలో వైద్య సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్‌కు కేటాయించాలని కోరారు. జీవో నెంబర్ 22 గెజిట్ చేసి 30 శాతం వేతనాలు పెంచాలని అన్నారు. తమ సమస్యల పరిష్కారానికి ఈ నెల 29న సామూహిక నిరాహార దీక్ష చేపట్టి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అంజేస్తామని తెలిపారు. సింగరేణి గుర్తింపుసంఘం ఎన్నికల్లో తమకు ఓటు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది మిట్టపల్లి మొగిలి, నరేందర్‌గౌడ్, అప్పగాని సంపత్, రాందేని శ్రీనివాస్, సిరిపురం రాజేశ్, కలవేన స్వామి, నస్పూరి బాపు, మధునయ్య, వెంకటేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల డిసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన మందమర్రి ఏరియా జియం

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి ఏరియాకు బదిలీపై వచ్చిన జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ మంచిర్యాల డి.సి.పి సుధీర్ కేకన్ ఐపిఎస్ రామగుండం కమీషనరేట్ తెలంగాణ పోలీస్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షణ ఉద్యోగుల డిమాండ్‌లను పరిష్కరించాలి

జైనూర్, ప్రభాతవార్త :

తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పవార్ తుకారాం, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జైనూరు మండలం నూతన అధ్యక్షులు కృష్ణ, అధ్యక్షులు వందన ప్రభుత్వానికి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సిలో సమగ్ర శిక్షణ ఉద్యోగుల సంఘ సమావేశం నిర్వహించి నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తుకారాంతో నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఏకగ్రీవంగా సమగ్ర శిక్షణ ఉద్యోగుల సంఘ సమావేశంలో నిర్వమించి నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తుకారంతో పాటు నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఏకగ్రీవంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జైనూరు మండల నూతన అధ్యక్షుడిగా కృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా వందన, ప్రధాన కార్యదర్శిగా రవీందర్, ఉపాధ్యాక్షులుగా భారతి, సహాయ కార్యదర్శిగా శారద , కోశాది



కారిగా జాదవ్ తుకారాం, అధికార ప్రతినిధిగా పవార్ తుకారాం, మీడియా ప్రతినిధిగా గంగు, న్యా సలహాదారులుగా సంధ్య సభ్యులుగా గిరిజబాయి, విమల, మల్లవ, కృష్ణవేణి, వనిత, సంగిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్షద్యోగులు సంఘ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌ల పంపిణి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :


తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు బీసి సంక్షేమ ఆధ్వర్యంలో బస్సు పాసులు పంపిణి చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్ నార్ రమేష్ విద్యార్థులకు ఉచితంగా 200 బస్ పాసులు పంపిణి చేశారు. ఒక్క పాస్ విలువ 50 రూపాయల వరకు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థితికి చేరుకొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని రావాలని ఆకాంక్షించారు. అనంతరం ఆసిఫాబాద్ డీఎం శ్రీధర్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి విద్యతో పాటు సామాజిక సేకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్, మాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు నగేష్ శంకర్, బీసి సంక్షేమ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి



మిట్ట తిరుపతి, బీసి యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మారుతి, బీసి యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు బొట్టుపల్లి శ్రీకాంత్, బీసి సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సిరికొండ సాయి కృష్ణ, గడ్డల చిరంజీవి, మోడల్ స్కూల్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య తో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి లక్ష్య అనే ప్రత్యేక సూక్ష్మ ప్రణాళిక రూపొందించడం జరిగిందని దీని ద్వారా విద్యార్థులు అత్తుత్తమ ఫలితాలు సాధించవచ్చని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులకు రెండు రోజులుగా కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉన్నతి, లక్ష కార్యక్రమాలు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఎంతో ప్రయోజనమన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలో ఆరు నుండి 9వ తరగతులుకు చెందిన విద్యార్థులలో మౌలిక సామర్థ్యాలతో పాటు కనీస అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపరచడానికి తోడ్పడుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రధానోపాధ్యాయులు ఉన్నత పాఠశాలలో ఉన్నతి మరియు లక్ష కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి ఉదయబాబు, ఏఎంఒ శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్‌లు వెంకటేశ్వర స్వామి, సుభాస్, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్లపై నిరసన

**కెరమెరి, ప్రభాతవార్త :** తమ సమస్యలు పరిష్కారం కోరుతూ మంగళవారం కేసుల గూడ పంపు వద్ద మిషన్ భగీరథ కార్మికులు మోగాళ్లపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా నిరసన తెలుపుతున్న ప్రభుత్వం కంపెని యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. నీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. అయినా పట్టించుకోవడం లేదని వారు మండి పడ్డారు. కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు విడుదల చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మాచర్ల బుడ్డయ్య, రాజు, ప్రేమ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# మద్యంషాపు లక్కీడ్రాలో హ్యాట్రిక్ విజేతగా కంభంపాటి సతీష్

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ మద్యం వ్యాపారి కంభంపాటి సతీష్ ముచ్చటగా మూడవసారి హ్యాట్రిక్ విజేతగా నిలిచారు. జిల్లాలో సోమవారం జరిగిన మద్యం టెండర్ లక్కీడ్రాలో మూడవసారి మద్యం దుకాణాన్ని దక్కించుకుని హ్యాట్రిక్ సాధించారు. ప్రస్తుతం కాగజ్‌నగర్ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాల్లో, అధ్యాత్మీక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తన వంతుగా ముందుండి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు, ఆప్తులు, వ్యాపారస్థులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా కంభంపాటి సతీష్ మాట్లాడుతూ వాసవిమాత ఆశీస్సులతో అమ్మవారి సేవలో పాల్గొన్న నాకు మరియు సంతోషిమాత ఆశీస్సులతో ఈ విజయం వచ్చిన నాకు ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ సంతోషంలో పాలుపంచుకున్న నా కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, ఆప్తులకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

# పట్నాపూర్ నుండి కాంగ్రెస్ ప్రచార వాహనం ప్రారంభం

జైనూర్, ప్రభాతవార్త : ఎన్నికల నోటిఫికేషన్ గడువు దగ్గర పడటంతో అన్ని పార్టీలు ప్రచారానికి సిద్ధమవుతున్నాయి దానిలో భాగంగా ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి నియోజవకర్గ ఇంచార్జి గణేష్‌రాథోడ్ ఆధ్వ్యాంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రచార వాహనాన్ని మంగళవారం మండలంలోని పట్నాపూర్‌లో గల శ్రీశ్రీ సద్గురు పూలాజి బాబా సిద్దేశ్వర సంస్థల్లో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు చేసి ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. ఇక్కడ పుణ్యక్షేత్రం నుండి ప్రారంభిస్తే అనుకూలంగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు భావించి ఇక్కడ నుండి ప్రారంబించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమరం కోటేశ్వర్, ప్రధాన కార్యదర్శి దండుగుల మహేష్, బ్లాక్ అధ్యక్ష బాబు పఠాన్, మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ ఇస్లాం సినియర్ నాయకులు వెంకటి, మొహమ్మద్ సాజిద్, తదితరులు పాల్గొన్నారు.



కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు

బెజ్జూర్, ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సకారాం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. సీఎం కేసిఆర్ రాబోయే ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్తిగా కోనేరు కోనప్పను ప్రకటించడంతో బాణా సంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో 50 వేలకు పైగా మెజారిటితో ఎమ్మెల్యేను గెలిపించు కుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పంద్రం పుష్పలత, మండల కోఆప్షన్ సభ్యుడు బషరత్ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్, సర్పంచ్ బుజాడి శేఖర్, ఎంపిటిసి లంగారి శ్రీనివాస్, నాయకులు కోడె వెకన్న, తెలంగాణ జావిద్, ఎలాది శేఖర్, దందెర ఇస్తారని, రామకృష్ణ, మహేష్, షౌకత్ అలీ, ఖాన్, జాహీద్ హుస్సేన్, సురేష్‌గౌడ్, పెంటన్న పాల్గొన్నారు.

# మండల సమగ్ర శిక్ష ఉద్యోగులసంఘం ఎన్నిక

వాంకిడి, ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో వాంకిడి మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మండల కమిటిను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షురాలుగా కృతిక, ఉపాధ్యాక్షురాలుగా కవిత, రవీందర్, ప్రధాన కార్యదర్శిగా తిరుమల, సహాయ కార్యదర్శులుగా స్వప్న, వెంకటేష్, కోశాధికారిగా శైలజ,, అధికార ప్రతినిధిగా దుర్గం సందీప్, సాంస్కృతిక కార్యదర్శులుగా సరస్వతి, దీపిక, న్యాయ సలహాదారులుగా శైలజ, ఉజ్వల , మౌలిక, సభ్యులుగా వియబాబు, సునిల్, యశ్వంత్, తులసిరాం, సువర్ణ, వెంకటలక్ష్మి, పార్వతి, చందనలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద చూపించాలి



**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :** నేటి సమాజంలో ప్రతీ విద్యార్థి తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యువజన ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. కౌమారదశలో విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు లైంగిక వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండి హెచ్ఐవి నివారణలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం హెచ్ఐవి నియంత్రణపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదుతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు శామ్, రాజేష్, తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ యూత్ కోఆర్డినేర్ రమేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- సీఐటీయూ ఆదిలాబాద్‌జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న**

ఆదిలాబాద్, ప్రభాతవార్త: రాష్ట్రంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని సీఐటీయూ ఆదిలాబాద్‌జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న అన్నారు. 21,22 తేదీలో సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశాలు జరిగాయి. హైదరాబాద్‌లో సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశాలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న ఈసమావేశంలో సీఐటీయూ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేసినా వారిపట్ల ఈరాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచిన తర్వాత హామీలు అమలు చేయకుండా వీరి పట్ల మొండిగా వ్యవహరిస్తుందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్లను



పరిష్కరించాలని కోరారు. ఈవర్కింగ్ కమిటీ సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ హాజరయ్యారు.

# ప్రభుత్వం ఏఎన్‌ఎంల వివక్ష తగదు

**-ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ - ఏఎన్‌ఎంల రిలే నిరాహార దీక్షలకు డీఎస్పీ మద్దతు -ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ మహారాజ్**



ఆదిలాబాద్, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యల పరిష్కారంలో వివక్ష చూపుతుందని వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గణేష్ మహారాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట రెండవ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 8వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా ధర్మ సమాజ్‌పార్టీ నాయకులు వారికి సంఘీభావం మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గణేష్ మహారాజ్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఎల్మల మంజుష, బరుకుంటి రాజీవ్, దుమ్మ తిరుపతి, అగ్గిమల్ల గంగన్న, రాజేందర్, వేణుకుమార్, రాకేష్; సుధాకర్, నర్సయ్య పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాల మంజూరు పట్ల బీఆర్ఎస్‌వీ నాయకుల సంబరాలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త: ఆదిలాబాద్ పట్టణంలో జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడంతో సర్వత్రా హర్షం వ్యక్తమువుతోంది. ఈ మేరకు బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు, యువజన విభాగం నేతలు భారీ సంఖ్యలో పాల్గొని నినాదాలతో హోరెత్తించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే జోగురామన్నల ప్లెక్సీకి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్‌వీ అధ్యక్షులు శివ కుమార్ మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని



విధంగా అభివృద్ధిని చేసి చూపుతున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈకార్యక్ర ˆమంలో నాయకులు మహాకల్ అజయ్, ఇమ్రాన్, ఇబ్బు, అభిలాష్, సలీం, రఘు పాల్గొన్నారు.

# మాది కాంగ్రెస్ కుటుంబం..నేను సేవకురాలిని

**-నాకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ టికెట్ ఇవ్వాలి**

**-ఆదర్శ మహిళా సేవాసంఘం అధ్యక్షురాలు దాసరి విజయ**



బెల్లంపల్లి, ప్రభాతవార్త: మాది కాంగ్రెస్ కుటుంబం నేను ప్రజా సేవకురాలిని నాకు కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ ఇవ్వాలని ఆదర్శ మహిళ సంఘం అధ్యక్షురాలు గిరిజన ఐక్యవేదిక జిల్లా ఇంచార్జీ దాసరి విజయ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మా బావ దాసరి నర్సయ్య కాంగ్రెస్ పార్టీ నుంచి గతంలో ఆసిఫాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నేను స్వచ్ఛంద సేవాసంస్థల్లో పని చేస్తూ ప్రజా సేవ చేస్తున్నాను అని దాసరి విజయ తెలిపారు. ఆది నుంచి మాది కాంగ్రెస్ కుటుంబమే కాంగ్రెస్ పార్టీ ఆధిష్టానం నన్ను గుర్తించి పార్టీ టికెట్ ఇవ్వాలని విజయ కోరారు.

# రేషన్ షాపులు సమయాన్ని పాటించాలి తహసిల్దార్ వనజా రెడ్డి



జన్నారం, ప్రభాతవార్త: రేషన్ షాపులు సమయాన్ని పాటించాలని జన్నారం మండల తహసిల్దార్ వనజా రెడ్డి అన్నారు. మంగళవారం రోజున మండలంలోని చింతగూడ గ్రామంలో గల రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్ నిర్వహణ సమయాన్ని పాటిస్తున్నారా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలోని అన్ని రేషన్ డీలర్లు గవర్నమెంట్‌ఆదేశాల ప్రకారం రేషన్ షాపుల సమయాన్ని పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి. రేషన్ షాపుల తనిఖీ అనంతరం మండంలోని తిమ్మాపూర్ , రాంపూర్, తపాలాపూర్, సింగరాయ పెట్, మహమ్మదాబాద్, రోటిగూడ, చింతగూడ, బొమ్మిన గ్రామాలలోని పోలింగ్ బూతులను పరిశీలించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో డ్రిఫ్ట్ పౌడర్ జాబితా ప్రచురణను పరిశీలించారు. గ్రామస్థులతో మాట్లాడి వారికి ఓటరు జాబితాలో పేరు ఉన్నదా, లేదా తెలుసుకోవాలని తప్పు, ఒప్పులు ఏమైనా ఉన్నచో అభ్యంతరాలను మండల కేంద్రంలోని కార్యాలయంలో తెలుపాలని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భానుచందర్, ఆయా గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్



ఆదిలాబాద్,ప్రభాతవార్త: ఆదిలాబాద్ నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే జోగురామన్నకే టికెట్ కేటాయించగా, పార్టీ శ్రేణులు, నేతలు, అభిమానులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. పట్టణం లోని ఎమ్మెల్యే నివాసం వద్ద మంగళవారం ఉదయం నుండే సందడి కనిపించింది. నియోజక వర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అలాగే బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ ఎమ్మెల్యే జోగురామన్నను తన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా స్వచ్ఛంద సంస్థలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులతో పాటు సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రమోద్‌కుమార్ ఖత్రి, గెడం మాదవ్; సూర్యకాంత్, రవీందర్, పరమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



ఆదిలాబాద్, ప్రభాతవార్త: ఎంతో మందికి తెలుగు సినీ ఇండస్ట్రీలో వెలుగుని పంచిన గొప్ప నాయకులు మెగాస్టార్ చిరంజీవి అని జిల్లా చిరంజీవి అభిమాని రాకేష్ అన్నారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేకులు కట్టేసి చిరంజీవికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో చిరంజీవి అభిమానులు రాకేష్,ఆజాద్, వినయ్,కార్తీక్, దత్తు, లోకేష్ పాల్గొన్నారు.

# ఆదిత్య జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి



ఆదిలాబాద్, ప్రభాతవార్త: ఆదిలాబాద్ జిల్లాలోని అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యార్థి జూనియర్ కళాశాల, ఆదిత్య జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మంగళవారం డీఐఈఓ రవీందర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలోని అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కొట్టూరి ప్రవీణ్‌కుమార్, సీనియర్ నాయకులు పసుపుల సంతోష్, బోథ్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, టీజీవీపీ నాయకులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లో సృజనాత్మకత పెంపునకు నూతన విధానాలతో బోధన

**మొదటిపేజీ తరువాయి**

మంచిర్యాల ప్రభాతవార్త: సర్కారు బడుల్లో విద్యార్థులకు సృజనాత్మకత పెంచడానికి నూతన విధానాలతో బోధనపై ప్రత్యేక దృష్టి సారించింది. గతేడాది నుంచే తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక తరగతుల పిల్లలకు వినూత్నంగా బోధిస్తున్నారు. ఈక్రమంలో ఉపాధ్యాయుల్లో కొత్త ఆలోచనలు, సృజనాత్మకత, సామర్థ్యాలు పెంచేందుకు ప్రత్యేకంగా 'టీచర్స్ ఇన్నోవేషన్ రెపోసిటరీ'(టిఐఆర్)అనే పోర్టల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తెలంగాణ రా ష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టిఎస్ఐసి) వారు పాఠశాల విద్యాశాఖ సహకారంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నూతన పద్ధతులతో బోధించే వారి నుంచి దరఖాస్తులనూ ఆహ్వానిస్తున్నారు.

వీటిలో ఉత్తమమైనవి ఎంపిక చేసి పురస్కారాలనూ అందించనున్నారు. ఇప్పటివకే అనేక మంది ఉపాధ్యాయులు వేర్వేరు పద్ధతుల్లో బోధిస్తున్నారు. సొంతంగా తయారుచేసిన బోధన ఉపకరణాలు, కథలు, ఆటల రూపంలో పాఠ్యాంశాలను చెబుతున్నారు. విద్యార్థులను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి పాఠ్యాంశాల్లోని విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. కొందరు పర్చువల్ విధానంలో వివరిస్తుంటే..మరికొందరు సొంతంగా వీడియోలు రూపొందించి డిజిటల్ తరగతుల్లో బోధిస్తున్నారు. ఇలాంటి ఉపాధ్యాయులకు టిఐఆర్ ఓ వేదికగా మారనుంది. వినూత్నంగా పాఠాలు చెప్పేవారి విధానాలను ఈపోర్టల్ నిక్షిప్తం చేయొచ్చు.

**మొదలైన రిజిస్ట్రేషన్లు**

టిఐఆర్ పోర్టల్‌లో ఆసక్తిగత ఉపాధ్యాయులు రిజిస్ట్రేషన్లు చేసుకునే ప్రక్రియ మొదలైంది. ఇంటింటి ఇన్నోవేటర్; స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ కార్యక్రమాలతో యువ ఆవిష్కరణవేత్తలు,బాలబాలికలను ప్రోత్స హిస్తున్నట్లుగానే ఉపాధ్యాయులను వినూత్న బోధనలో ప్రోత్స హించనున్నారు. విద్యారంగాభివృద్ధికి చేస్తున్న ఆలోచనలను వారు టిఎస్‌టిఐఆర్. తెలంగాణ.గౌ.ఇన్ అనే వెబ్‌సైట్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలి.

ఆసక్తి గల ఉపాధ్యాయులు ముందుకు రావాలి... ఆసక్తిగల ఉపాధ్యాయులు టీచర్స్ ఇన్నోవేషన్ రెపోసిటరీ కోసం ముందుకు వచ్చి ఎక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని, ఈకార్యక్రమం ద్వారా భావితరాలకు ఉపయోగపడే మరిన్ని ఆలోచనలు, ఆవిష్కరణలు వెలుగులోకి వచే ్చ అవకాశం ఉంది. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

# బిజేపితోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది

**-కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింతగా ప్రచారం చేయాలి -కార్యకర్తలకు పిలుపునిచ్చిన అస్సాం బిజేపి ఎమ్మెల్యే సుశాంత్ -బిజేపి పార్టీలో భారీగా చేరికలు**

**కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త**



బిజేపితోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింతగా ప్రచారం చేయాలని అస్సాం బిజేపి ఎమ్మెల్యే సుశాంత్ పిలుపునిచ్చారు. ప్రవాసి ఎమ్మెల్యే సంపర్క్ అభియాన్ కార్యక్రమలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో అస్సాం ఎమ్మెల్యే సుశాంత్, జిల్లా అధ్యక్షులు కన్నం యుగధీశ్వర్, మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, కాటారం, మల్హర్‌రావు మండలాల కమిటీ, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, సీనీయర్ నాయకులతో పాటు బూత్ అధ్యక్షులతో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. దేశాన్ని ప్రధాని మోడీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. పసల్‌భీమా, ఆయూష్‌మాన్ భారత్, అదాస్ యోజన వంటి పథకాలు తెలంగాణలో వస్తే ప్రజలు అందరూ మోడీకి ఓటు వేస్తారనే దుర్బుద్ధితో కేసిఆర్ అడ్డుకుంటున్నారన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని మోసం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాలను త్యాగం చేసి కొట్లాడిన సునీల్ రెడ్డి 2014లో టికెట్ ఇవ్వకుండా కేసిఆర్ డబ్బులకు టికెట్ అమ్ముకున్నారన్నారు. నిజమైన ఉద్యకారున్ని గెలిపివ్వక అవినీతి, అక్రమాలు చేసిన వారికి బిఆర్ఎస్ టికెట్ ఇచ్చారన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యే అయిన శ్రీధర్‌బాబు కూడా ఏమి చేయలేదన్నారు. అనంతరం సుమారు 100మంది యువత, మహిళలు బిజేపి పార్టీలో చేరారు. బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, కో-కన్వీనర్ నాంపల్లి రమేష్, ప్రోగ్రాం కన్వీనర్ ఎడ్ల సదాశివ్, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, జిల్లా కార్యాలయ కార్యదర్శి రామకృష్ణ, జిల్లా మహిళ మోర్చ ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయరెడ్డి, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గోనె రాజిరెడ్డి, పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు గంట అంకయ్య, గీట్ల శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తోడే శ్రీనివాస్ రెడ్డి, పర్తిరెడ్డి హన్మయ్య, మండల కార్యదర్శి బీసుల ఎర్రయ్య, పెంట మధు, ఓబీసీ మండల అధ్యక్షుడు గంగాధరి సమ్మయ్య, ఎస్సీసి మోర్చా అధ్యక్షుడు పులింగటి రాజమల్లు, మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు శ్రీవాణీ, సీనీయర్ నాయకులు రాజమల్లు, అయిలి తిరుపతి, రాజిరెడ్డి, మల్కా మధుసూదన్, లక్ష్మీనారా యణ, కేశవ్, సంపత్, మెరుగు రాజ య్య, మల్లిక్, బొడ్డు శివకుమార్, రాజయ్య, మోహన్, పాల్గొన్నారు.

# గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

**-కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్**

**కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త**



నిరాశ్రయులై నిలువ నీడలేని నిరుపేదల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకం యొక్క లబ్దిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, రాజకీయ నాయకుల ప్రమేయం ఉండకూడదని, నిజమైన అర్హులను గుర్తించి పారదర్శకంగా ఎంపిక చేయాలని కుల వివక్ష వ్యతిరేఖ పోరాల సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ కాటారం తహాశీల్దార్ ఏ.నాగరాజుకు మంగళవారం వినతిపత్రాన్ని అంద జేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సిఎం కేసిఆర్ ప్రతిష్టాత్మ కంగా ప్రవేశ ెపెట్టిన గృహ లక్ష్మీ పథకాన్ని రాష్ట్ర ప్రజలం తా బిఆర్ఎస్ పార్టీని అభినందిస్తున్నారని అన్నారు. కావున గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపిక విషయంలో అధికార పార్టీ నాయకులు లేదా ప్రతిపక్ష పార్టీల నాయకుల ప్రమేయం లేకుండా ఎలాంటి పక్షపాతం చేపించకుండా ప్రభుత్వ అధికారులచే పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిర జరిగినట్లయితే ప్రభుత్వం పట్ల ప్రజలకు మంచి అభిప్రాయం ఉంటుదని అన్నారు. లేనియెడల ప్రభుత్వం పట్ల ప్రభుత్వం పట్ల వ్యతిరేఖత ఏర్పడుతుందని అన్నారు. అదేవిధంగా లబ్దిదారుల ఎంపిక విషయంలో రాజకీయ నాయకుల జోక్యం కనిపిస్తే కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల దరఖాస్తుదారులందరినీ పోగుచేసి ప్రజాసంఘాల సహకరాంతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈకార్యక్రమంలో కేవిపిఎస్ మండల బాధ్యుడు కుమార్ తదితరులు ఉన్నారు.

# పుట్ట మధుతోనే అభివృద్ధి సాధ్యం

**మల్హర్‌రావు, ఆగష్టు 22, ప్రభాతవార్త**

మంథని నియోజకవర్గ అభివృద్ధి పుట్ట మధుతోనే సాధ్యం అని బిఆర్ఎస్ పార్టీ చిన్నతూండ్ల గ్రామశాఖ అధ్యక్షుడు పులి రామన్న, సీనీయర్ బిఆర్ఎస్ నాయకులు పులిగంటి మల్లేష్‌లు అన్నారు. మంగళవారం చిన్నతూండ్ల గ్రామంలో వారు మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన చేసిన అభివృద్ధి పనులతో పాటు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తిరిగి ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న ఎన్నికల్లో పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించుకోవడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## భూక్యా జాన్సన్ నాయక్‌ను కలిసి హార్ధిక శుభాకాంక్షలు తెలిపిన ఎస్‌టి చైర్మన్

**జన్నారం, ప్రభాతవార్త**



ఖానాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించబడిన జాన్సన్ రాథోడ్‌ను ఎస్‌టి చైర్మన్, టిఎన్ఎంవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత కలిసి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ చేత ప్రకటించబడిన ఖానాపూర్ నియోజకర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి కేటీఆర్‌కు సన్నిహితుడిగా నియోజకవర్గంలో వివిధ సేవాకార్యక్రమాలు చేస్తూ అందరని కలుపుకొనిపోయే నాయకులు భూక్యా జాన్సన్ రాథోడ్ నాయక్‌ని మినిస్టర్ క్వాటర్స్‌నందు ఎస్‌టి సంస్థ చైర్మన్ టిఎన్ఎంవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓయూ విద్యార్థి నాయకులు జన్నారం మండలానికి చెందిన సాయిని ప్రసాద్ నేత మర్యాద పూర్వకంగా కలిసి పార్టీ టికెట్ పొందిన సందర్భంగా వారికి శాలువా పూలబోకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రసాద్ నేత మాట్లాడతూ ఖానాపూర్ నియోజకవర్గానికి ఒక విద్యావంతుడు, అధిష్టానానికి దగ్గరగా ఉన్న నాయకులు అభ్యర్థిగా రావడం నిజంగా శుభపరిణామం అని భవిషత్‌లో నియోజకవర్గ అభివృద్ధిని అగ్రభాగన నిలిచేలా ముందుకు తీసుకెళ్లాలి అని కోరారు. వారి గెలుపు కోసం సంస్థ పనిచేస్తుందని తెలిపారు.

## కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సిఎం సానుకూలం

**జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్**

**కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త**

కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని మంగళవారం ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఆయన నివాసంలో కలిసి విజ్ఞప్తి చేయగా ముఖ్యమంత్రి కేసిఆర్ సానుకూలంగా స్పందించినట్లుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ మంగళవారం తెలిపారు. మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధూకర్‌ను అధికారికంగా ప్రకటన చేయగా పుట్ట మధూకర్‌తో పాటు ఆయన నివాసంలో కలిసిన సందర్భంగా కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరగా తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. తమ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు మంథని బిఆర్ఎస్ ఇంచార్జ్ పుట్ట మధూకర్‌కు జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలకు శ్రీధర్‌బాబు పరామర్శ



**కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన అజ్మీర బాలకిషన్, ధరసోత్ గాసిరం, హట్కర్ గోపిలు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మంగళవారం ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించి ఓదార్చారు. మృతుల ఆత్మశాంతి చేకూరేలా వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా ముల్కల రాంరెడ్డి, సంతోష్ శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి ఓదార్చారు. అండగా ఉంటామని అధైర్యపడొద్దని బాధిత కుటుంబీకులకు శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. ఈపరామర్శలో శ్రీధర్‌బాబుతో పాటు కొత్తపల్లి సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్, ఎంపిపి పంతకాని సమ్మయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న-రమేష్ రెడ్డి, కొత్తపల్లి ఎంపిటీసీ రూపాదేవి-ఓంసింగ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఎన్నికల హామీలు తక్షణమే నెరవేర్చాలి

**-సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 16వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి**

**-సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య**



నస్పూర్, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌కు వాసిరెడ్డి సీతారామయ్య హాజరై మాట్లాడుతూ 11వ వేజ్ బోర్డు 23నెలల ఏరియర్స్ మొత్తాన్ని ఒకే దఫా ఆగస్టు నెల జీతంతో కలిపి సెప్టెంబర్‌లో చెల్లించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 25, 26,27 తేదీల్లో గోదావరిఖనిలో జరగనున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 16వ రాష్ట్ర మహాసభలను సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టిబిజికెఎస్ యూనియన్ కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా కేవలం పైరవీలకే పరిమితమైందని విమర్శించారు. సింగరేణిలో అధికారులకు చెల్లిస్తున్నటు వంటి పెర్క్స్ పై ఇన్‌కమ్ టాక్స్‌ను కార్మికులకు కూడా చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన భూగర్భ గనులు ప్రారంభించాలని కోరారు. అనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 16వ రాష్ట్ర మహాసభల గోడ ప్రతులను కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.వీరభద్రయ్య, సెంట్రల్ కార్యదర్శి ముస్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టె కిషన్ రావు, ఏరియా కార్యదర్శి మారపల్లి సారయ్య, ఫిట్ కార్యదర్శి, బీర రవీందర్, ఆకుల లక్ష్మన్, ప్రతాప్ మైనింగ్ స్టాఫ్, మారలక్ష్మి బాపు, చంద్రశేఖర్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావాలి

**-బెల్లంపల్లి ఆర్డీవో కె.సురేష్**

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటరు నమోదు పై అవగాహన**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

అత్యున్నత ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించుకోవడంలో భాగంగా ఓటును కలిగి ఉండడం, ఓటు హక్కును వినియోగించుకోవడం అనేది అత్యంత కీలకమైన అంశమని బెల్లంపల్లి ఆర్డీఓ కె.సురేష్ అన్నారు. రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటరుగా నమోదు చేసుకునే విషయంలో అవగాహన కల్పించడంలో భాగంగా మంగళవారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటరు నమోదు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**-తప్పకుండా ఓటు వేయాలి....**

ఓటు వేయడం ప్రతి ఒక్కరి హక్కు మాత్రమే కాదని ఇది బాధ్యత కూడా అని ఆర్డిఓ కే.సురేష్ తెలిపారు. ఈ ఎన్నికల్లో అందరూ ఓటు వేయాలనే ఉద్దేశంతో ఎన్నికల సంఘం "ఐ ఓట్ ఫర్ ష్యూర్" అనే నినాదాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అవుతుందని, ఈ సారి అందరూ ఓటు వేయడం ద్వారా దీనిని అధిగమించాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్వో సుధాకర్ మాట్లాడుతూ, ఫామ్-6 విధివిధానాల గురించి తెలిపారు. 2023 అక్టోబర్ 1నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సారి ప్రభుత్వం 80 సంవతనరాలు దాటిన వారికి వికలాంగులకు ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం కల్పిస్తుందని వివరించారు.

**-ఓటరుగా నమెదు చేసుకోండి...**

ప్రిన్సిపాల్ ఎం.గోపాల్ మాట్లాడుతూ, బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులలో 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించిన సహకారాన్ని కళాశాల తరుపున అందిస్తామని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఓటు అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ముఖ్యమైన అంశమని అన్నారు. ప్రతి విద్యార్థి ఓటును వినియోగించుకోవడం ద్వారా మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే.సురేష్, ఎమ్మార్వో సుధాకర్, ప్రిన్సిపాల్ ఎం.గోపాల్, వైస్ ప్రిన్సిపాలన డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్, అకాడమిక్ కో ఆర్డినేటర్ పి.శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. -బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు గర్ల్స్ హాస్టల్, అదనపు తరగతి గదుల కోసం విజ్ఞాపన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలంటూ విద్యార్థిని విద్యార్థులు ఆర్డీవో సురేష, ఎమ్మార్వో సుధా కర్‌లకు వినతి పత్రాలు సమర్పించారు. ఇక్కడ దాదాపు



800 మంది చదువుతున్నాం, కూలి పని చేస్తే గాని ఇల్లు గడవని స్థితిలో కూడా మా తల్లితండ్రులు మమ్మల్ని చదివిస్తున్నారు. దాదాపు 50కిలోమీటర్ల దూరం నుంచి ప్రతి రోజు కాలేజీకి వచ్చిపోవడం మాకు ఇబ్బందికరంగా ఉంటుంది. చార్జీలకు డబ్బులు లేక, సమయానికి వాహనాలు లేక, దారిలో రోడ్లు బాగా లేక, మధ్యాహ్నం అన్నానికి కూడా నానా కష్టాలు పడుతున్నాం. ఈ సమస్య తీరేలా ముఖ్యంగా ఈ కళాశాల అమ్మాయిల కోసం గర్ల్స్ హాస్టల్ కట్టించేలా కృషిచేసి మా కష్టాలు తీర్చాలని కోరుతున్నాం. అదేవిధంగా కళాశాల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేక పాఠాలు వినడానికి చోటు సరిపోవడం లేదు. ఈ సమస్య తీరేలా కళాశాలకు అదనపు తరగతి గదులు వచ్చేలా దయచేసి చూడండి అంటూ ఉన్నతాధికారులను వేడుకున్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో కళాశాల బిఏ, బికాం, బిఎస్సీ, ఎంపీసీ, బిజెడింస ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రగతి పథంలో దూసుకెళ్తున్న ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి, స్థానిక విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మరో మరుపురాని కానుకను అందించింది. జిల్లా కేంద్రంలో జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు అనుమతిని ఇస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఐటీ కార్యకలాపాల విస్తరణ, 40 కోట్ల వ్యయంతో ఐటీ టవర్ నిర్మాణం చేపడుతున్న వేళ.. ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుతో జిల్లా చరిత్రలోనే నూతన శకం ప్రారంభం కానుంది. ఈమేరకు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడంతో జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు ప్రత్యేక చొరవ చూపిన స్థానిక ఎమ్మెల్యే జోగురామన్నకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈవిషయమై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

**-షీ టీం ఇన్‌చార్జి ఏఎస్ఐ సునీత**

బేల, ప్రభాతవార్త:



చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని షీ టీం ఇన్‌చార్జి ఏఎస్సై సునీత అన్నారు. మండల కేంద్రంలోని కీర్తన డిగ్రీ కళాశాలలో మంగళవారం చట్టాలపైన అవగాహనను షీటీం ఆదిలాబాద్ ఆధ్వర్యంలో కల్పించారు. ఈసందర్భంగా మహిళ సాధికారత జిల్లా ఇన్‌చార్జి యశోధ మాట్లాడారు. ఆకతాయిలు ఇబ్బందులకు గురి చేసిన వెంటనే భయపడకుండా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో షీ టీం ఇన్‌చార్జి సునీత, సత్యమోహన్, మహిళా అధ్యాపకులు పుష్ప బిందు సౌందర్య, ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాద్‌రావు పాల్గొన్నారు.

## దోస్త్‌లో చేరేందుకు మరో అవకాశం

బేల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర డిగ్రీ ఆన్‌లైన్ ద్వారా (దోస్త్) డిగ్రీలో చేరడం కోసం మరొక సువర్ణ అవకాశం లభించింది. ఇంకా డిగ్రీలో చేరని విద్యార్థులు ఈనెల 7 నుంచి 12లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని స్థానిక కీర్తన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాద్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. మరో ముఖ్యమైన విషయం ఇది వరకే ఆడ్మిషన్లు తీసుకొన్న విద్యార్థులు అదే కాలేజీలో ఒక గ్రూప్ నుంచి మరో గ్రూప్‌కి మారడం కోసం ఈనెల 4వ తేదీ వరకు అవకాశం ఇచ్చారు. యూనివర్సిటీ అధికారుల ఆదేశాల ప్రకారం మొదటి మూడవ, ఐదవ సెమిస్టర్ తరగతులు ప్రారంభం జరిగిందని వెంటనే విద్యార్థులు తరగతిలు హాజరు కావాలని తెలిపారు.

# దీక్ష విరమించిన నిర్మల్ రైతులు

**- నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హామీతో నిర్మల్ మాస్టర్‌ప్లాన్‌పై రైతులు తమ దీక్షను విరమించారు. ఆర్డీవో కార్యాలయం ముందు రైతుల దీక్ష శిభిరాన్ని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సందర్శించారు. మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి ఎలాంటి ఆందోళన చెందవద్దు అని, ఇది డ్రాఫ్ట్ నోటిఫికేషన్ మాత్రమే ఇది ఫైనల్ మాస్టర్‌ప్లాన్ కాదని ప్రజలు గ్రహించాలన్నారు. ప్రజల అభ్యంతరాలను, సలహాలను, సూచనలను పరిగణలోకి తీసుకుంటాం. ఎట్టి పరిస్థితుల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరుగనివ్వమని, మాది రైతు సంక్షేమ ప్రభుత్వం, ప్రజలకు రైతులకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు



తీసుకోదు, ప్రతిపక్షాల నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. వారి మాటలు నమ్మి మీరు మోసపోవద్దు, గతంలో చెప్పాం, ఇప్పుడు కూడా చెబుతున్నామన్నారు. ఏ ఒక్కరికి నష్టం జరుగకుండా చూస్తామని మంత్రి ఇంద్రకరణ్‌రవెడ్డి దీక్ష చేస్తున్న రైతులకు వివరించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. రాజకీయాలకు అతీతంగా దీక్ష చేస్తున్నామని, మంత్రి హామీతో తాము దీక్ష విరమించామని రైతులు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తాను 260 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేసినట్లు పత్రికల్లో వచ్చాయి. నిరాధార ఆరోపణలు చేయడం కాదు, నాకు ఎక్కడ భూమి ఉందో ప్రతిపక్ష నాయకులు నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటానని, లేదంటే ఆరోపణలుచేసిన వారు ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని, నిజాయితీగా ఉన్నాము కాబట్టి మూడు దశాబ్దాలకు పైగాప్రజలు మమ్మల్ని ఆదరిస్తున్నారని పేర్కొన్నారు.